# రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక


సంపుటి: 3 | సంచిక: 74 | పేజీలు: 5 | వెల: రూ.3/- | గురువారం 26 జూన్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## సెప్టెంబర్ 30 లోపు
# స్థానిక సంస్థల ఎన్నికలు

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు తీర్పు

సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహించాలి

తీర్పు వెల్లడించిన జస్టిస్ మాధవి బెంచ్




హైదరాబాద్, జూన్ 25 (ప్రభాత ఉదయం)

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. మూడు నెలల్లోగా అనగా సెప్టెంబర్ 30 నాటికి తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు స్పష్టం చేసింది. తెలంగాణ లో గడువు ముగిసినప్పటికీ.. ఏడాదిన్నర కాలంగా.. స్థానిక సంస్థలకు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదంటూ తెలంగాణ హైకోర్టులో ఆరు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై బుధవారం నాడు జస్టిస్ మాధవి దేవి బెంచ్ విచారణ జరిపి.. తీర్పు వెలువరించింది. సెప్టెంబర్ 30 నాటికి ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఆదేశించింది. 2024 జనవరి 31వ తేదిన సర్పంచుల పదవీ కాలం ..మిగతా 2లో



## తెలంగాణలో విద్యావ్యవస్థ
# మరింత పటిష్టం

అదనపు కలెక్టర్లు పాఠశాలలను సందర్శించాలి

కొత్తగా చేరుతున్న పిల్లలకు అనుగుణంగా సౌకర్యాల కల్పన

అధికారులకు సూచించిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 25 (ప్రభాత ఉదయం)

తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విద్యను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నదని అన్నారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. కమాండ్ కంట్రోల్ కార్యాల్యంలో విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి 48 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని సీఎంకు అధికారులు వివరించారు. పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించాలని, గ్యాస్.. కట్టెల పొయ్యిల బాధ లేకుండా మధ్యాహ్న భోజనం తయారు చేసే ..మిగతా 2లో

## ఎట్టకేలకు రోదసిలోకి
# శుభాంశు శుక్లా

నింగిలోకి దూసుకెళ్లిన ఫాల్కన్ 9 రాకెట్

ప్రారంభమైన శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర



2

## 3 వేల కార్లతో
# నీట మునిగిన కార్గో షిప్

ఉత్తర పసిఫిక్ మహాసముద్రంలో ఘటన

న్యూఢిల్లీ, జూన్ 25 (ప్రభాత ఉదయం)

మెక్సికోకు 3 వేల కార్లతో వెళ్తున్న ఓ రవాణానౌక ఉత్తర పసిఫిక్ మహాసముద్రంలో మునిగిపోయింది. కొన్ని వారాల క్రితం ఈనౌకలో మంటలు చెలరేగిన అనంతరం ఈ ఘటన చోటుచేసుకొంది. ఈ రవాణా నౌకలో మొత్తం 3 వేల ..మిగతా 2లో





# జూరాలకు పోటెత్తిన వరద

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 25 (ప్రభాత ఉదయం)

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు వరప్రదాయిని అయిన ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు కర్ణాటక జలాశయాల నుండి దిగువనకు నీటిని వదలడంతో కృష్ణానదికి వరద పోటెత్తితోంది. దీనికి తోడు కృష్ణానదీ పరిసర ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తుండటంతో వర్షపు నీరు నదిలో కలుస్తోంది. జూరాలకు వస్తున్న వరదను దృష్టిలో పెట్టుకొని జూరాల ప్రాజెక్టు అధికారులు బుధవారం రాత్రి ప్రాజెక్టు 15 గేట్ల ద్వారా 87,060 క్యూసెక్కుల వరద నీటిని శ్రీశైలం వైపునకు విడుదల చేస్తున్నారు.. బుధవారం రాత్రి జూరాల డ్యాం కు 95,000 క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదు కాగ, ఔట్ ఫ్లో 1,16,951 క్యూసెక్కుల నమోదైంది. జూరాల పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లకుగాను ప్రస్తుతం 317.570 మీటర్లు నమోదైంది. దీంతోపాటు విద్యుత్ ఉత్పత్తికి 28,034, కుడి ఎడమ కాలువలకు 848, భీమా-లిఫ్టు -1కు 650, కోయిల్‌సాగర్ కు 315క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు వరద ప్రవాహం పెరుగుతుండడంతో నదీ పరివాహ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.



## నాటి ఎమర్జెన్సీని వ్యతిరేకిస్తూ
# కేంద్ర కేబినెట్ తీర్మానం

ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశం, పలు కీలక నిర్ణయాలు

ఎమర్జెన్సీని వ్యతిరేకిస్తూ తీర్మానం, బాధితులకు రెండు నిమిషాలు మౌనం

ఆగ్రాలో అంతర్జాతీయ బంగాళాదుంప పరిశోధనా కేంద్రం ఏర్పాటుకు ఓకే

పుణె మెట్రో రైలు విస్తరణ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదముద్ర

న్యూఢిల్లీ, జూన్ 25 (ప్రభాత ఉదయం)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈరోజు సమావేశమైన కేంద్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. దేశంలో అత్యయిక పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించినప్పటి ఘటనలను గుర్తు చేసుకుంటూ దానిని వ్యతిరేకిస్తూ ప్రత్యేక తీర్మానం చేయడంతో పాటు, ఆగ్రా, పుణె నగరాల్లో చేపట్టనున్న ముఖ్యమైన ప్రాజెక్టులకు ఆమోద ముద్ర వేసింది. అలాగే, వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్రను అభినందిస్తూ మరో తీర్మానాన్ని ఆమోదించింది. కేంద్ర కేబినెట్ సమావేశం ప్రారంభంలో ఎమర్జెన్సీ సమయంలో ఇబ్బందులు ఎదుర్కొన్న బాధితులకు నివాళిగా రెండు ..మిగతా 2లో

## సమస్యల పరిష్కారానికి
# కేంద్రం చొరవ చూపాలి

మెట్రో విస్తరణపై కేంద్రం నిర్లక్ష్యం

కేబినేట్‌లో చర్చించకపోవడం విచారకరం

ఎన్నిమార్లు విన్నవించినా పట్టించుకోరా

ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

న్యూఢిల్లీ, జూన్ 25 (ప్రభాత ఉదయం)

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2పై కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. అనేక పర్యాయాలు కేంద్రమంత్రులను, ప్రధానిని కలిసి సిఎం విన్నవించినా ఆమోదం దక్కకపోవడం ..మిగతా 2లో



# పాకిస్థాన్ రహస్య అణ్వస్త్ర ప్రయోగం?

అమెరికా నిఘా వర్గాల సంచలన నివేదిక!

పాకిస్థాన్ రహస్యంగా ఖండాంతర అణ్వస్త్ర క్షిపణుల తయారీ

5,500 కి.మీ. పైగా దూరంలోని లక్ష్యాలను ఛేదించే సత్తా

చైనా సహకారంతో పాక్ ఆయుధాల అభివృద్ధి యత్నాలు

అమెరికాలోని నగరాలే లక్ష్యంగా పాక్ క్షిపణులు?

పాక్‌ను అణ్వస్త్ర ప్రత్యర్థిగా పరిగణిస్తామని యూఎస్ హెచ్చరిక

గతంలోనే పాక్ క్షిపణి కార్యక్రమంపై అమెరికా ఆంక్షలు



2

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

# సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి...

ముగిసింది. ఏడాదిన్నరగా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదు. కనుక సకాలంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై సోమవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈక్రమంలో బీసీ రిజర్వేషన్ల వల్ల ఎన్నికల నిర్వహణ ఆలస్యమైందని.. పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి నెల రోజుల గడువు కావాలని ప్రభుత్వం తరఫున అదనపు అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. అయితే ప్రభుత్వం నిర్ణయం వెలువరించిన తర్వాత.. ఎలక్షన్ నిర్వహించడానికి సుమారు 60 రోజుల సమయం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరు వైపుల వాదనలు అనంతరం కోర్టు.. తీర్పు రిజర్వ్ చేసింది. ఇక తాజాగా బుధవారం నాడు జస్టిస్ టి.




మాధవి దేవి బెంచ్ తీర్పు వెల్లడించింది. మూడు నెలల్లోగా అనగా సెప్టెంబర్ 30 లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తీర్పు వెల్లడించారు. దీంతో సర్పంచ్ ఎలక్షన్లపై ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉందంటున్నారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి ముఖ్య ఆధారం స్థానిక సంస్థలు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పాలనా వ్యవహారాలు చూడటంలో స్థానిక సంస్థలదే కీలక పాత్ర. వీటికి సకాలంలో పాలక మండలిని ఎన్నుకుంటేనే అభివృద్ధి పనులు ముందుకు కొనసాగుతాయి. అయితే.. తెలంగాణలో స్థానిక సంస్థల పదవీకాలం ముగిసి సుమారు ఏడాదిన్నర కాలం అవుతోంది. ప్రభుత్వం వీటి ఎన్నికల నిర్వహణపై ఎలాంటి స్పష్టత ఇవ్వడం లేదు. దీంతో తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేలా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై సోమవారం నాడు హైకోర్టువిచారణ చేపట్టింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ.. ఇంకా ఎందుకు నిర్వహించలేదని ఈ సందర్భంగా న్యాయస్థానం ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇక తాజాగా మూడు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాలని తీర్పు వెల్లడించింది.

### నాటి ఎమర్జెన్సీని వ్యతిరేకిస్తూ

## కేంద్ర కేబినెట్ తీర్మానం

మొదటి పేజీ తరువాయి...

నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం అత్యవసర పరిస్థితిని వ్యతిరేకిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు. ఈ ఏడాదితో "సంవిధాన్ హత్యా దివాస్"కు 50 ఏళ్ల పూర్తయ్యాయని కేబినెట్ ఈ సందర్భంగా పేర్కొంది. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన వారి త్యాగాలను గౌరవించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేసింది.

**ఆగ్రా, పుణె నగరాల్లో అభివృద్ధి పనులు**

ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో అంతర్జాతీయ బంగాళాదుంప కేంద్రం (సి.ఐ.పి) ఆధ్వర్యంలో దక్షిణాసియా ప్రాంతీయ పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ కేంద్రం ఏర్పాటుకు సుమారు రూ.111.5 కోట్లు ఖర్చవుతుందని అంచనా. దీంతోపాటు, మహారాష్ట్రలోని పుణె మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణ పనులకు కూడా మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. ఈ విస్తరణ పనుల కోసం రూ.3,626 కోట్ల వ్యయాన్ని ఆమోదించింది.

**ఝరియా నిర్వాసితులకు చేయూత**

ఝరియా బొగ్గు గనుల ప్రాంతంలో నిర్వాసితులైన కుటుంబాల పునరావాసం కోసం రూపొందించిన "ఝరియా మాస్టర్ ప్లాన్"కు కేంద్ర కేబినెట్ రూ.5,940 కోట్లను కేటాయించింది. ఈ నిధులతో నిర్వాసిత కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవడం, వారికి నైపుణ్య శిక్షణ ఇవ్వడం, స్థిరమైన జీవనోపాధి మార్గాలను చూపించడం వంటి కార్యక్రమాలు చేపడతారు.

**వ్యోమగామి శుభాంశు శుక్లాకు అభినందనలు**

భారత వ్యోమగామి శుభాంశు శుక్లా నేతృత్వంలోని బృందం విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశించడాన్ని స్వాగతిస్తూ కేంద్ర మంత్రివర్గం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. శుభాంశు శుక్లా 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను మోసుకెళ్లారని కేబినెట్ ప్రశంసించింది. ఈ సందర్భంగా శుభాంశు శుక్లాతో పాటు ఇతర వ్యోమగాములకు అభినందనలు తెలియజేసింది.

### మోదీ 11 ఏళ్ల పాలన

## అన్‌డిక్లేర్డ్ ఎమర్జెన్సీ

న్యూఢిల్లీ, జూన్ 25 (ప్రభాత ఉదయం)

మోదీ సర్కార్ రాజ్యాంగ హత్యా దినోత్సవం జరపుతుండడంపై కాంగ్రెస్ మండిపడింది. మోదీ 11 ఏళ్ల పాలనను 'అప్రకటిత అత్యవసర పరిస్థితి'గా అభివర్ణించింది. ఎమర్జెన్సీ సమయంలో కంటే మోదీ హయాంలో ప్రజాస్వామ్యం 5 రెట్లు ఎక్కువగా దాడికి గురైందని ఘాటు విమర్శలు చేసింది. మోదీ 11 ఏళ్ల పాలనలో 'హద్దులేని ద్వేషపూరిత ప్రసంగాలు చేయడం, పౌర స్వేచ్ఛను అణిచివేయడం' జరుగుతోందని కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది.

**ద్వేషాన్ని పెంచుతోంది!**

"మోదీ సర్కార్ తమను విమర్శించేవారిని దుర్భాషలాడుతోంది. అంతేకాదు ఉద్దేశపూర్వకంగా ద్వేషం, మతతత్వాన్ని వ్యాపింపజేస్తోంది. నిరసన తెలుపుతున్న రైతులపై 'ఖలిస్థానీలు' అని ముద్రవేస్తోంది. కుల గణనను సమర్థించేవారిని 'అర్బన్ నక్సల్స్' అంటోంది" అని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు.

'ప్రస్తుతం దేశంలో మహాత్మా గాంధీ హంతకులను కీర్తిస్తున్నాను. మైనారిటీలు తమ ప్రాణాలు, ఆస్తులు పోతాయేమోనని భయపడి జీవిస్తున్నారు. దళితులు, ఇతర అణగారిన వర్గాలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ద్వేషపూరిత ప్రసంగాలు చేసేవారికి పదోన్నతులు లభిస్తున్నాయి' అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.

'మోదీ హయాంలో రాజ్యాంగంపై దాడులు, పన్ను ఉగ్రవాదం, వ్యాపార, వాణిజ్య సంస్థలకు బెదిరింపులు, మీడియాపై నియంత్రణ, దర్యాప్తు సంస్థల దుర్వినియోగం యథేచ్ఛగా కొనసాగుతోందని, ఈ విధంగా దేశంలో 'అప్రకటిత అత్యవసర పరిస్థితి' కొనసాగుతోందని' జైరాం రమేశ్ పేర్కొన్నారు.

**రాజ్యాంగ హత్యా దినమా!**

1975లో ఇందిరా గాంధీ ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని విధించి నేటికి 50 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా మోదీ సర్కార్ 'సంవిధాన్ హత్య దివస్' జరుపుతోంది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. జాతీయ అత్యవసర పరిస్థితిని భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా అభివర్ణించారు. దేశంలో ఎమర్జెన్సీ విధించిన సమయంలో తన ప్రయాణం ఎలా సాగిందో వివరించడానికి 'ది ఎమర్జెన్సీ డైరీ' పుస్తకం తీసుకువస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాదు ఎమర్జెన్సీ నాటి చీకటి రోజుల్లో బాధలు అనుభవించినవారు, తమ అనుభవాలను సోషల్ మీడియా ద్వారా పంచుకోవాలని కోరారు. దీని వల్ల 1975 నుంచి 1977 వరకు ఉన్న అవమానకరమైన కాలం గురించి నేటి యువతకు అవగాహన కలుగుతుందని ఎక్స్ వేదికగా కోరారు. ఈ నేపథ్యంలోనే మోదీ గవర్నమెంట్‌పై కాంగ్రెస్ పార్టీ ఘాటు విమర్శలు గుప్పించింది.

## రేవంత్ వ్యాఖ్యలపై హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

మొదటి పేజీ తరువాయి...

రైతు భరోసా కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకుడు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై ఏ వేదికపైనైనా చర్చకు సిద్ధమని, తెలంగాణకు జరుగుతున్న ద్రోహాన్ని గణాంకాలతో సహా నిరూపిస్తానని 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) వేదికగా సవాల్ విసిరారు. ఈ సవాల్‌తో పాటు, రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు పలు తీవ్రమైన విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ కార్యక్రమంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి సంస్కారం లేని విధంగా మాట్లాడి తన 'చిల్లర బుద్ధిని' మరోసారి ప్రదర్శించారని హరీశ్‌రావు ఆరోపించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో సాధించిన అద్భుత ప్రగతిని తక్కువ చేసి చూపడం ద్వారా రాష్ట్ర ప్రజలను అవమానించారని ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుపై భరోసా లేకపోవడంతోనే విధిలేని పరిస్థితుల్లో రైతుభరోసా పథకాన్ని అమలు చేస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. లక్ష కోట్లు కూడా ఖర్చుకాని కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందనడం ప్రపంచం నవ్విపోతోందని ఆయన ఎద్దేవా చేశారు. మేడిగడ్డలో కుంగిన రెండు పిల్లర్లకు మరమ్మతులు చేయలేని వారు ఇప్పుడు అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కూడా కూలాయని అంటున్నారని, ఇది 'నోరా మోరా' అని హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు. దమ్ముంటే, ఇసుమంతైనా నిజాయితీ ఉంటే 30 లక్షల మంది కౌలు రైతులకు ఇస్తానన్న రైతు భరోసా పథకాన్ని అమలు చేసి మాట్లాడాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా, సన్న వడ్లకు రూ.1,200 కోట్ల బోనస్ బకాయిలను రైతుల ఖాతాల్లో తక్షణమే వేయాలని కోరారు. తమను హామీలపై ప్రశ్నిస్తున్నందుకే బూతులతో చెలరేగుతున్నారని, అయినా తాము సంయమనం కోల్పోబోమని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలు అమలయ్యేంత వరకు అబద్ధాల పుట్టను బద్దలు కొడుతూనే ఉంటామని హెచ్చరించారు.

**రాజకీయ ఆరోపణలు, సవాళ్లు**

చివరగా, "గెలిచిన వాడు రాజు, ఓడిపోయిన వాడు రావణాసురుడు" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న వ్యాఖ్యలపై హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. ఈ సూత్రాన్ని అన్వయించుకుంటే, లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోయిన రాహుల్ గాంధీ కూడా రావణాసురుడేనా అని నిలదీశారు.

## ఎట్టకేలకు రోదసిలోకి శుభాంశు శుక్లా

న్యూయార్క్ జూన్ 25 (ప్రభాత ఉదయం)

41 ఏళ్ల తర్వాత భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసియాత్రకు బయల్దేరారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా మొత్తం నలుగురు వ్యోమగాములు కలిసి అంతరిక్ష యాత్రను చేపట్టారు. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం బుధవారం 12:01గంటలకు ఫ్లోరిడాలోని నాసా కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్-9 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. రాకేశ్ శర్మ తర్వాత అంతరిక్షంలో అడుగుపెట్టనున్న రెండో భారతీయుడిగా, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరనున్న తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డులకెక్కనున్నారు.

**'మీరు కూడా నా వెంటే'**

వ్యోమనౌకలోకి వెళ్లడానికి ముందు శుభాంశు తనకు ఎంతో ఇష్టమైన 'ఫైటర్' సినిమాలోని 'వందేమాతరం' అనే పాటను విన్నారు. ప్రయోగం అనంతరం ఫాల్కన్ 9 రాకెట్‌లోని వ్యోమనౌక నుంచి మాట్లాడారు. 'నా ప్రియమైన దేశ ప్రజలకు నమస్కారం. 41 సంవత్సరాల తర్వాత మనం తిరిగి అంతరిక్షంలోకి వచ్చాం. ఇది అద్భుతమైన ప్రయాణం. సెకనుకు 7.5 కిలోమీటర్ల వేగంతో భూమి చుట్టూ తిరుగుతున్నాం. నా ప్రయాణం ఐఎస్ఎస్‌కి వెళ్లడానికి కాదు, భారత్ చేపడుతున్న మానవ అంతరిక్ష కార్యక్రమానికి పునాది. మీరందరూ ఈ ప్రయాణంలో భాగం కావాలని నేను కోరుకుంటున్నాను. నాతో పాటు



మీరు కూడా గర్వంతో ఉప్పొంగాలి. భారతదేశ మానవ అంతరిక్ష కార్యక్రమాన్ని ప్రారంభిద్దాం. జై హింద్! జై భారత్!" అని చెప్పారు.

**శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని మోదీ**

శుభాంశు శుక్లా రోదసి యాత్ర విజయవంతమవడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుభాంశు శుక్లాకు శుభాకాంక్షలు తెలిపారు. శుభాంశు బృందం సరికొత్త చరిత్రను సృష్టించిందని, భారత అంతరిక్ష చరిత్రలో ఇదో కొత్త మైలురాయి అని రాష్ట్రపతి అన్నారు. ఈ యాత్రపై రోదసి యాత్రపై దేశం మొత్తం గర్వపడుతోందని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఐఎస్ఎస్‌కు వెళ్లే తొలి భారతీయుడు శుభాంశు కానున్నారని ప్రధాని మోదీ అన్నారు. 1.4 బిలియన్ ప్రజల ఆశలు, ఆకాంక్షలను తనతో తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. శుభాంశు బృందం విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

**శుక్లా తల్లిదండ్రుల ఆనందం**

ఫాల్కన్-9 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లగానే భారత వ్యోమగామి శుభాంశు శుక్లా తల్లిదండ్రులు భావోద్వేగానికి గురయ్యారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో యాక్సియం-4 మిషన్ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన శుభాంశు శుక్లా కుటుంబ సభ్యులు ఫాల్కన్-9 రాకెట్ అంతరిక్ష కేంద్రానికి విజయవంతంగా పయనమవ్వటంతో ఆనందంతో గంతులు వేశారు. తమ కుమారుడు అంతరిక్ష కేంద్రంలోకి ద వెళ్లుతుండటం ఆనందంగా ఉందని శుభాంశు శుక్లా తండ్రి శంభు దయాల్ శుక్లా తెలిపారు. దేవుడి ఆశీర్వాదం వల్లే ఇది సాధ్యమైందని అన్నారు.

ఈ సందర్భంగా శుభాంశు శుక్లాకు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ అభినందనలు తెలిపారు. ఇది దేశానికి గర్వకారణమైన క్షణమని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అంతకుముందు శుక్లా రోదసి యాత్రను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్, భారత్‌లోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిఫ్ గ్రీన్, ఫ్రాన్సిస్ ఆడమ్సన్ ఏసీ, దక్షిణ ఆస్ట్రేలియా గవర్నర్‌తో కలిసి లైవ్‌లో వీక్షించారు. అనంతరం లడ్డులు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు.

### 3 వేల కార్లతో

## నీట మునిగిన కార్గో షిప్

మొదటి పేజీ తరువాయి...

కార్లు ఉండగా.. అందులో 800 ఎలక్ట్రిక్ వాహనాలు ఉన్నాయి. అలస్కాలోని అలూటియన్ దీవుల వద్ద తాజాగా ఈ నౌక మునిగిపోయిందని లండన్‌కు చెందిన ఓడ నిర్వహణ సంస్థ జోడియాక్ మారిటైమ్ ఓ ప్రకటనలో తెలిపింది. అయితే ఈ ఘటన తర్వాత అంత పెద్దగా కాలుష్యం వెలువడలేదని యూఎస్ కోస్ట్‌గార్డ్ ప్రతినిధి తెలిపారు. కాలుష్య నియంత్రణ పరికరాలు కలిగిన రెండు సాల్వేజ్ టగ్‌లను అక్కడ ఏర్పాటుచేసినట్లు తెలిపారు.

జూన్ 3న ఈ రవాణా నౌకలో అగ్నిప్రమాదం జరిగిందని తమకు సమాచారం వచ్చిందని యూఎస్ కోస్ట్ గార్డ్ ప్రతినిధి తెలిపారు. ప్రమాద సమయంలో నౌకలో 22 మంది సిబ్బంది ఉండగా వారందరూ లైఫ్‌బోట్ ద్వారా బయటపడ్డారని వివరించారు. ఆ సమయంలో సమీపంలోని మర్చంట్ మెరైన్ అనే మరో నౌక వారిని రక్షించిందన్నారు. ఓడకు వెనక భాగంలో ఎక్కువగా ఎలక్ట్రిక్ వాహనాలు ఉండటంతో పెద్దమొత్తంలో పొగలు కనిపించాయని ప్రమాద సమయంలో కోస్ట్ గార్డు అధికారులు, నౌకా సంస్థ తెలిపాయి.

## తెలంగాణలో విద్యావ్యవస్థ మరింత పటిష్టం

మొదటి పేజీ తరువాయి...



మహిళలకు సోలార్ కిచెన్లు ఏర్పాటుపై వెంటనే దృష్టి పెట్టాలని సూచించారు. పదో తరగతిలో ఉత్తీర్ణలవుతున్న విద్యార్థులకు, ఇంటర్‌లో చేరుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య తేడా ఎందుకు ఎక్కువగా ఉందని అధికారుల్ని ప్రశ్నించారు. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా ఇంటర్‌లో చేరేలా చూడాలన్నారు. ఇంటర్ తర్వాత జీవనోపాధికి అవసరమైన స్కిల్డ్ కోర్సుల్లో శిక్షణ పొందొచ్చని, తద్వారా వారి జీవితానికి ఢోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు.పదో తరగతిలో ఉ త్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్మీడియట్‌లో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై సీఎం అధికారులను ప్రశ్నించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా కచ్చితంగా ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారానికి

## కేంద్రం చొరవ చూపాలి

మొదటి పేజీ తరువాయి...

విచారకరమన్నారు. తాజాగా కేబినేట్‌లో ఈ అంశం చర్చించక పోవడం తెలంగాణకు తీరని అన్యాయమని భావిస్తున్నామని అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ముగ్గురు కేంద్రమంత్రులను కలిశారు. కేంద్రమంత్రులు కుమారస్వామి, పీయూష్ గోయల్, శ్రీపాద యశోనాయక్‌లను కలిసిన శ్రీధర్‌బాబు.. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలకు కేటాయించిన భూముల అంశంపై చర్చలు జరిపారు. సమస్యల పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలని కోరారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2పై కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు. దీనిపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రధాని, కేంద్రమంత్రిని కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. మెట్రోపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం నిర్ణయం తీసుకోలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర క్యాబినెట్‌లో మెట్రోకు అనుమతి వస్తుందని భావించామన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.

### పాకిస్థాన్ రహస్య

## అణ్వస్త్ర ప్రయోగం?

న్యూఢిల్లీ, జూన్ 25 (ప్రభాత ఉదయం)

పాకిస్థాన్ అత్యంత రహస్యంగా ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను అభివృద్ధి చేస్తున్నట్లు అమెరికా నిఘా సంస్థలు సంచలన విషయాలు వెల్లడించాయి. ఈ క్షిపణులు 5,500 కిలోమీటర్లకు పైగా దూరంలో ఉన్న లక్ష్యాలను కూడా ఛేదించగలవని సమాచారం. భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్' అనంతరం, పాకిస్థాన్ చైనా సహాయంతో తమ ఆయుధ సంపత్తిని గణనీయంగా పెంచుకోవాలని నిర్ణయించుకున్నట్లు వాషింగ్టన్‌లోని నిఘా వర్గాలు రూపొందించిన ఒక నివేదిక స్పష్టం చేస్తోంది. ఇందులో భాగంగానే, అమెరికాలోని పలు కీలక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకోగల సామర్థ్యం ఉన్న ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను పాక్ రహస్యంగా తయారు చేస్తోంది.

ఈ తరహా ఖండాంతర క్షిపణులను అభివృద్ధి చేయడం లేదా సమకూర్చుకోవాలని పాకిస్థాన్ ప్రయత్నిస్తే, ఆ దేశాన్ని అణ్వాయుధ ప్రత్యర్థిగా గుర్తిస్తామని అమెరికా అధికారులు స్పష్టం చేసినట్లు సదరు నివేదిక పేర్కొంది. తమ దేశానికి ముప్పు కలిగించే అవకాశం ఉన్న లేదా అణ్వాయుధాలు కలిగిన ఏ దేశాన్నైనా అమెరికా తన ప్రత్యర్థిగా ప్రకటిస్తుందని నివేదికలో తెలిపారు. ప్రస్తుతం రష్యా, చైనా, ఉత్తర కొరియాలను అమెరికా తమ శత్రు దేశాలుగా పరిగణిస్తోంది.

కొంతకాలంగా పాకిస్థాన్ స్వల్ప, మధ్యశ్రేణి క్షిపణుల అభివృద్ధి పైనే ప్రధానంగా దృష్టి సారించింది. ప్రస్తుతానికి ఆ దేశం వద్ద ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు (ఐసీబీఎం) అందుబాటులో లేవు. 2022లో పాకిస్థాన్ భూమి నుంచి భూమిపైకి ప్రయోగించే మధ్యశ్రేణి బాలిస్టిక్ క్షిపణి షాహీన్-%×××%ని, అలాగే 2023లో మధ్యంతరశ్రేణి బాలిస్టిక్ క్షిపణి 'ఘౌరీ'ని విజయవంతంగా పరీక్షించింది. ఇదిలా ఉ ండగా, 'ఆపరేషన్ సింధూర్' కొనసాగుతున్న సమయంలోనే తాము 450 కిలోమీటర్ల పరిధి కలిగిన అబ్దాలి వెపన్ సిస్టమ్ క్షిపణిని (భూమి నుంచి భూమిపైకి ప్రయోగించే క్షిపణి) పరీక్షించినట్లు ఇస్లామాబాద్ ప్రకటించింది.

గత ఏడాది పాకిస్థాన్ చేపట్టిన సుదూర లక్ష్యాలను ఛేదించే బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమంపై అమెరికా పలు ఆంక్షలు విధించింది. ఈ క్షిపణి కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ డెవలప్‌మెంట్ కాంప్లెక్స్‌తో పాటు మరో మూడు సంస్థలతో అమెరికన్ కంపెనీలు ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించకుండా నిషేధం విధించింది. పాకిస్థాన్ ఇటువంటి క్షిపణులను తయారు చేయడం తమ దేశ భద్రతకు కూడా ముప్పేనని అమెరికా ఆందోళన వ్యక్తం చేసింది. అయితే, అమెరికా పక్షపాత ధోరణితో తమపై ఇటువంటి చర్యలు తీసుకుంటోందని పాకిస్థాన్ ఆరోపించింది.

## బావిలో మృతి చెందిన బాలుణ్ణి మృతదేహాన్ని

# బయటకు తీసిన ఎన్డీఆర్ఎఫ్ బలగాలు

బుద్వేల్, జూన్ 25(ప్రభాత ఉదయం): ఇంటి పరిసరాలలో ఆడుకుంటు బావిలో పడి గల్లంతైన ఐదు సంవత్సరాల బాలుని మృతదేహాన్ని ఎట్టకేలకు బుధవారం జీహెచ్ఎంసీ విపత్తు ప్రతిస్పందన దళ బృందం(ఎన్డీఆర్ఎఫ్) సభ్యులు వెలికితీసి తల్లిదండ్రులకు అప్పగించారు. బీహార్ ప్రాంతానికి చెందిన చంద్రకుమార్ దంపతులు లక్ష్మీగూడ రాజీవ్ గృహకల్ప ఫింక్ బిల్డింగ్లలో నివాసం ఉంటారు. చంద్రకుమార్ మంగళవారం పనికి వెళ్లాక అడుకుంటు వెళ్లిన ఆయన కుమారుడు ప్రిన్స్ కుమార్ (5) బావిలో పడి గల్లంతు అయిన సంగతి తెలిసిందే. మంగళవారం బాలుని మృతదేహం కోసం ఎంత వెదకినా ఫలితం కనిపించలేదు. బుధవారం ఉదయం తిరిగి బావి దగ్గరకు చేరుకున్న ఎన్డీఅర్ఎఫ్ బృందం సభ్యులు ఎంతో కష్టపడి ప్రిన్స్ కుమార్ మృ తదేహాన్ని బయటకు తీసి తల్లిదండ్రులకు అప్పగించారు. దీంతో చంద్రకుమార్ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరైనారు. బ్రతుకు దెరువు కోసం బీహార్ నుంచి నగరానికి వస్తే తమ కుమారుణ్ని పొగోటుకోవాల్సి వచ్చిందన్నారు. కేసు ను మైలార్ దేవుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



బావిలో పడ్డ బాలుణ్ణి తీయడానికి శ్రమిస్తున్న ఎన్ డీ ఆర్ ఎఫ్ సభ్యులు..




ప్రిన్స్ కుమార్ ను బయటకు తీసిన ఎన్ డీ ఆర్ ఎఫ్ బలగాలు




రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ కు వినతి పత్రం అందచేస్తున్న షియా యూత్ ఫెడరేషన్ సభ్యులు

## మొహర్రం సంతాప దినాల సందర్భంగా బందోబస్తు కల్పించాలి

బుద్వేల్, జూన్ 25(ప్రభాత ఉదయం) : జూన్ 26 నుంచి సెప్టెంబర్ 1వ తేదీ వరకు రాజేం ద్రనగర్ సర్కిల్ ఖయ్యం నగర్ లో నిర్వహించనున్న మొహర్రం సంతాప దినాల సందర్భంగా పోలీస్ బందోబస్తు కల్పించాలని కోరుతు బుధవారం షియా యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, సైబరాబాద్ యూనిట్ ప్రతినిధులు రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ ను కలసి వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు వారు రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు లకు వినతి పత్రాలు అందజేశారు. పాతనగరంతో పాటు నగరం, శివారు ప్రాంతాల నుంచి అనేక మంది షియా ప్రజలు బయ్యంనగర్ లో జరిగే మొహర్రం సం తాప దినాలలో పాల్గొనడానికి ర్యాలీలుగా వస్తుంటారన్నారు. ఆ సమయంలో బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. పోలీసు అధికారులను కలసిన వారిలో సయ్యద్ రిజ్వాన్ హుస్సేన్ అబేది, కర్రార్ అలీ లు పాల్గొన్నారు.



### జిహెచ్ఎంసి అధికారులు

# దోమలపై ముప్పేట దాడి

వన్డే ..వార్ డే..

అత్తాపూర్ మూసి తీర ప్రాంతాల్లో అధికారుల బృందం పర్యటించింది..

రాజేంద్రనగర్,జూన్25(ప్రభాత ఉదయం) తగ్గినట్టే తగ్గి మళ్లీ విజృంభిస్తున్న దోమలపై జిహెచ్ఎంసి ఎంటమాలజీ అధికారులు సరికొత్త యుద్ధం ప్రకటించారు.ప్రతివారం ప్రతి డివిజన్లోని అన్ని ప్రాంతాలను కవర్ చేస్తూ స్పెషల్ ఆపరేషన్ చేపట్టాలని నిర్ణయించారు.ఈ మేరకు ఎంటమాలజీ సీనియర్ అధికారి నామాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఒక బృందం బుధవారం మూసి తీర ప్రాంతాల్లో పర్యటించింది.మధ్యలో దోమల బెడద కొంచెం తగ్గినా వర్షాలు పడి ఆగిపోవడం వల్ల దోమ లార్వా అభివృద్ధి చెంది సమస్య తీవ్రమైందని ఎంటమాలజి అధికారి శ్రీనివాస్ తెలిపారు.జోనల్ కమిషనర్ వెంకన్న నాయక్ ఆదేశాల ప్రకారం ఇకపై వారానికి ఒక రోజు ప్రతి డివిజన్ లో ఒక ప్రాంతాన్ని ఎంచుకొని యుద్ధ ప్రాతిపదికన దోమల నివారణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు.ప్రతి సోమవారం మంగళవారం రాజేంద్రనగర్ డివిజన్లో,బుధవారం మైలార్ దేవులపల్లి,గురువారం శాస్త్రిపురం, శుక్రవారం అత్తాపూర్,శనివారం సులేమాన్ నగర్ లో దోమల నివారణ కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు నామల శ్రీనివాస్ వెల్లడించారు. వివిధ పౌర సంఘాల ప్రతినిధులతో కలిసి నామాల శ్రీనివాస్,అసిస్టెంట్ ఎంటమాలజీ అధికారి ఉదయ్ తదితరులు బుధవారం మూసీతీర ప్రాంతాల్లో పర్యటించారు.అత్తాపూర్ డివిజన్ ప్రాంతంలో మూసిలో గుర్రపు డెక్క తొలగింపు కార్యక్రమం దాదాపు పూర్తయిందని తెలిపారు.దోమల నివారణ కార్యక్రమంలో పౌర సంఘాలు కూడా తమకు సహకరించాలని కోరారు.



### జాతీయ వరి పరిశోధనా సంస్థ

## కృషి వికాస్ సహకారి సమితి లిమిటెడ్ కంపెనీతో టెక్నాలజీ లైసెన్స్ ఒప్పందం

రాజేంద్రనగర్,జూన్25(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ లో భారతీయ వరి పరిశోధన సంస్థ వృద్ధి చేసిన సంకర వరి వంగడం డిఆర్ఆర్ హెచ్ 4 దీని విత్తన ఉత్పత్తికై కృషి వికాస్ సహకారి సమితి లిమిటెడ్ కంపెనీతో టెక్నాలజీ లైసెన్స్ ఒప్పందం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో అగ్రి ఇన్నోవేట్ ఇండియా లిమిటెడ్ సీఈవో డాక్టర్ ప్రదీప్ మాలిక్,కృషి వికాస్ సహకార సమితి లిమిటెడ్ అధినేత డాక్టర్ భారిక్,భారతీయ వరి పరిశోధనా సంస్థ అధినేత డాక్టర్ ఆర్ ఎం సుందరం ఇతర శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.




## ఈ నెల 29న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

బుద్వేల్, జూన్ 25(ప్రభాత ఉదయం) : ఈనెల 29న రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1984 85వ విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థుల ఆద్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నారు. ఉప్పర్ పల్లి పిల్లర్ నెంబర్ 175 వద్ద గల ఇంపీరియా బాంకెట్ హాల్ లో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ఈ కార్యక్రమంలో 100 మంది విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో పాల్గొననున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా గౌరవించి సన్మానించనున్నారు.

# వృక్ష సంరక్షణే మానవుని అసలైన సంపద





ప్రేమావతి పేట ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న బిజెపి అర్బన్ జిల్లా అధ్యక్షులు పంతంగి రాజగోపాల్ గౌడ్, రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు పంతంగి రాజగోపాల్ గౌడ్

వికసిత్ భారత్ అమృతకాలం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

'వృక్ష సంరక్షణే' మానవుని అసలైన సంపద..

వన సంరక్షణే జనరక్షణ..

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత:రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ ,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్,జూన్25(ప్రభాత ఉదయం) వికసిత్ భారత్ అమృతకాలం కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజభూపాల్ గౌడ్,రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,లు అన్నారు.ప్రతి ఒక్కరు పర్యావరణ సంరక్షణను దృష్టిలో ఉంచుకొని మొక్కలు నాటాలని వారు పిలుపునిచ్చారు.వికసిత్ భారత్,అమృతకాలం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ ప్రేమావతి పేట్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ 1 అధ్యక్షుడు గోద పాండు యాదవ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజభూఫాల్ గౌడ్,రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,లు హాజరై మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు వికసిత్ భారత్ అమృతకాలం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటాలన్నారు.మన పర్యావరణాన్ని సంరక్షించేందుకు వృక్ష సంపద ఎంతో అవసరమని వివరించారు.ప్రధాన మంత్రి మోడీ సారధ్యంలో దేశం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని అన్నారు.ప్రతి ఒక్కరూ ప్రధాని సారధ్యాన్ని విశ్వసిస్తున్నారని ఆయన 11 సంవత్సరాలుగా దేశ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని వివరించారు.ప్రతి ఒక్కరికి ఈ విషయాన్ని తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి పనిచేయాలని తెలిపారు.సకల జీవరాశులు,మానవ మనుగడ సాగించడానికి పర్యావరణ పరిరక్షణ ఎంతో ముఖ్యం.ప్రజల్లో అవగాహన పెంచి..ప్రతి గ్రామంలో చెట్లు నాటాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్,అసెంబ్లీ కన్వీనర్ పొన్నెమోని మల్లేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి కొమురయ్య,చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు, రైల్వే బోర్డు మాజీ సభ్యులు జోగి రవి, ఓబిసి మోర్చ రాష్ట్ర నాయకులు ఆడికే రాజు, డివిజన్ బిజెపి నాయకులు బొమ్మ రాజునర్సింహా, వెంకటరమణగుప్తా,సంతు గౌడ్,విజయ్ కుమార్,సురేష్ ముదిరాజ్,సుధాకర్, నరోత్తం రెడ్డి,రఘు ముదిరాజ్,భవాని దాస్,ఎడ్లకాడి రవి, రామారావు, కిరణ్, యాదగిరి, వినయ్, నర్సింహా,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశంలో ఇందిరమ్మ రాజ్యం తెస్తామంటే నాటి చీకటి రోజులా.. ఎమర్జెన్సీనా

బిజెపి నాయకులు పి.నవీన్ రెడ్డి

కొత్తకోట, జూన్ 25(ప్రభాత ఉదయం) 1975 జూన్ 25 నాడు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ భారత దేశ పౌరులపై జరిపిన దమనకాండకు ప్రజాస్వామ్యం సిగ్గుతో తలవంచుకుందని బిజెపి నాయకులు పి.నవీన్ రెడ్డి అన్నారు. బుధవారం దేశ ప్రజలపై నాడు ఇందిరాగాంధీ మోపిన ఎమర్జెన్సీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దాదాపు 21 నెలలు ఆర్థికంగా లేని ప్రజలు ,ప్రశ్నించే పౌరులు బానిసలుగా జైళ్లలో నరకం చూశారన్నారు.83 లక్షల మందికి బలవంతపు కు.ని ఆపరేషన్లు చేశారు.రాజ్యాంగంలో తమకు నచ్చని వాటిని తీసివేస్తూ ఏకంగా 38 సవరణలు చేశారని ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యం తెస్తాం, తెస్తాం అంటూ ఉపన్యాసాలు ఇచ్చే కాంగ్రెస్ నాయకులు ,ఇందిరమ్మ తెచ్చిన ఎమర్జెన్సీ కాలాన్ని మళ్ళీ తెస్తారా ,అనాటి చీకటి రోజులను ప్రజలు ఇంకా మరువలేదని ఆయన గుర్తు చేశారు.అధికారం కోసం ఎంతకైనా బరితెగించే కాంగ్రెస్ పార్టీ నీ ప్రజలు బహిష్కరించే సమయం ఎంతో దూరంలో లేదన్నారు.



బిజెపి నాయకులు పి.నవీన్ రెడ్డి

## కేబిజి విబాలికల పాఠశాలకు బంక్ బెడ్స్‌ను
# పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు

వరంగల్ జూన్ 25 (ప్రభాత ఉదయం బ్యూరో): హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రం లోని కేబిజీవి బాలికల పాఠశాల విద్యార్థులకు జూబ్లిహిల్స్ , వరంగల్ రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో 80 బంక్ బెడ్స్ ను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు , టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పంపిణీ చేశారు. సరస్వతి మాత చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. పాఠశాల లో మెరుగైన ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీలను శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. పాఠశాల విద్యార్థినీల చేత మాదక ద్రవ్యాల (డ్రగ్స్)వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహణ మీద అవగాహన కల్పించి వారి చేత ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు. వనమహోత్సవం లో భాగంగా పాఠశాల ఆవరణలో చెట్లనునాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రముఖ రచయిత ఒకరు అన్నారు.ఒక బాలికను చదివిస్తే, ఆమెతో పాటు ఒక సమాజాన్ని చదివించినవాడివి అవుతావని ఈ వాక్యం నన్ను గట్టిగా ప్రభావితం చేసిందన్నారు. ఈ చిన్నారులు ు మన రాష్ట్ర భవిష్యత్తు వీరి కలలు పెద్దవిగా ఉండాలి. కానీ వాటిని సాధించేందుకు వసతి, విద్యా వనరులు, ఆరోగ్యం వంటి ప్రాథమిక సదుపాయాలు అందకపోతే, కలలు కలలుగానే మారిపోతాయన్నారు. ఈ నేపథ్యంలోనే, కస్తూర్బ బాలిక పాఠశాలలో బంక్ బెడ్స్ ఏర్పాటు చేయడం ఒక చిన్న దిశగా వేసిన పెద్ద అడుగు అని, ఈ మంచాలు కేవలం నిద్రించే ప్రదేశాలు కావని, ఆ బాలికలకు భద్రత, గౌరవం, ఆరోగ్యం ఇచ్చే వేదికలు అన్నారు. అలాగే మనకు గుర్తుండాల్సింది




ఏమంటే అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు కాదని, అభివృద్ధి అంటేఒక బాలికను ఆత్మవిశ్వాసంతో నిద్రపోయేలా చేయడం. చదవడం కోసం ఆత్మస్థైర్యంతో వెళ్ళేలా చేయడం అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కొంతమంది బాలికల జీవితాల్లో మార్పు వస్తే %-% అది మనందరికి గర్వకారణం అని తెలిపారు. నేను శాసనసభ్యునిగా గెలిచిన రోజే చెప్పిన నా ప్రధాన లక్ష్యం విద్య, వైద్యం, రైతుల, క్రీడల మీద మొదటి ప్రాధాన్యత చూపుతానని నియోజకవర్గ విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులూ, ముఖ్యంగా బాలికల కోసం మరింత శ్రద్ధతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. రోటరీ క్లబ్ వారి సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతూ, నా నియోజకవర్గాన్ని విద్యా మోడల్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి అడుగూ వేస్తానని ఈ వేదికపై మాటిస్తున్నానున్నారు. వర్ధన్నపేట నియోజకవర్గం క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఈ పాఠశాల విద్యార్థినిలు గతంలో పాఠశాలకు వచ్చినప్పుడు క్రీడా వస్తువులు కావాలని నా దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి వారి కోరిక మేరకు 60 వేల రూపాయల విలువ గల క్రీడా వస్తువులను నా సొంత నిధులతో అందించామన్నారు.అలాగే పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచిగా చదువుకొని తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొని వచ్చే విధంగా కష్టపడి మంచి ప్రయోజకులుగా రాణించాలన్నారు. అలాగే ఇంటికి వెళ్ళాక తమ తల్లిదండ్రులతో సమయాన్ని గడుపుతూ సోషల్ మీడియా మాధ్యమాలకు దూరంగా ఉండి తమ అకౌంట్లో పర్సనల్ డేటాను షేర్ చేయవద్దని సైబర్ నేరగాళ్ల బారిన పడుద్దని విద్యార్థినీలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిఇఓ వాసంతి, కేజీబీపీ ప్రిన్సిపల్ సునీత రోటరీ క్లబ్ వరంగల్ అధ్యక్షుడు బాలకోటిరెడ్డి, రాజగోపాల్ రావు, గంటా వేణుగోపాల్ విజయలక్ష్మి, రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ ఎస్ వి రాంప్రసాద్, జీఇసివో సునీత, ఎంఈఓ పులి ఆనందం, టిపిసిసి లీగల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, ఇల్లంద మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ తిరుపతి మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్ మండల యూత్ అధ్యక్షుడు కత్తి సుధీర్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థినీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ భద్రకాళి దేవస్థానంలో
# శాకంబరి నవరాత్రి మహోత్సవం



వరంగల్ జూన్ 25 (ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ మహానగరంలో భూతల మణిద్వీపంలో విరాజిల్లుతున్న శ్రీ భద్ర కాళి దేవస్థానంలో 15 రోజుల పాటు జరిగే శాకంభరీ నవరాత్ర మహోత్సవములు ఈ నెల 26 గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పత్రికలను విడుదల చేశారు.గురువారం అమ్మవారికి సహస్ర కలశాభిషేకం జరుగుతుంది. ఆ తర్వాత నిత్యాయాగం ప్రారంభమౌతుంది. ఈ యాగాన్నే తిథిమండల దేవతా యజనం అని అంటారు. మాసంలోని ప్రతి తిథికి జ్యోతిశ్శాస్త్రం ప్రకారం అధిదేవతలున్నట్లే వైదిక స్మార్త శక్తాద్వైత దక్షిణాచార సంప్రదాయాన్ని అనుసరించి ప్రతి తిథికి కాళీ క్రమంలో షోడశి క్రమంలో ఒక్కొక్క అధిదేవత ఉంటుంది. ఈ దేవతలను ఆరాధించడం వల్ల ప్రకృతి సమతౌల్యత దెబ్బతినకుండా ఉండటమే గాక సమస్త మానవాళి సుఖశాంతులతో సకలైశ్వర్యాది. సర్వ సౌభాగ్య సిద్ధిని పొందుతారని ఆగమ శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ వదిహేను రోజులు ఉదయం కాళీ క్రమంలో సాయంకాలం శ్రీ (షోడశి) క్రమంలో ఈ నిత్యాయాగం అనగా తిథిమండల దేవతార్చన జరుగుతుంది. దానికనుగుణంగా ఉత్సవ మూర్తులలో గర్భాలయంలోని మూర్తికి కాళీ క్రమాన్ని అనుసరించి స్నపన మండపంలోని మూర్తికి షోడశీక్రమాన్ని అనుసరించి తిథిమండల దేవతా అలంకారాలు జరిపి పూజలు నిర్వహిస్తారు. అనేక మంది భక్తులు ఈ తిథిమండల దేవతా అలంకారాలను, అర్చనలను దర్శించడానికి ఆలయానికి వచ్చి అమితమైన ఆనందాన్ని పొందుతారు. ఆఖరి రోజు ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజున అమ్మవారికి ఉపలభ్యమగు పలు విధములైన శాకములచే అమ్మవారిని శాకంభరిగా అలంకరిస్తారు. ఆ రోజు అమ్మవారిని దర్శించడానికి వేలాదిగా భక్తులు గుడికి పోటెత్తుతారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సందర్శించే భక్తుల సౌకర్యార్థం ధర్మకర్తల మండలి విస్తృతమైన ఏర్పాట్లు చేస్తోంది. ఈ రోజు సమావేశానికి ఛైర్మన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తోనుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మోతుకూరి మయూరి, నార్ల సుగుణ, జారతి వెంకటేశ్వర్లు, పాలడుగుల ఆంజనేయులు, అనంతుల శ్రీనివాస్ రావు, ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు, ముక్య అర్చకులు పర్నంది నర్సింహా మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సంవత్సరం శాకంభరి ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు.

# మామునూర్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు సైకిలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు

వరంగల్ జూన్ 25 (ప్రభాత ఉదయం బ్యూరో):వరంగల్ జిల్లా ఖిల్లా వరంగల్ మండల పరిధి లోని మామునూరు క్యాంప్ జడ్పిఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థి, విద్యార్థినీలకు రోటరీ క్లబ్ వారి సహకారంతో 10 మందికి సైకిలను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు అనంతరం క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాలకు సైకిలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజును రోటరీ క్లబ్ అధ్యక్షుడు కోరే చంద్రమౌళి,నిమ్మానీ శేఖర్ రావు ను ఘనంగా శాలువాలతో సత్కరించారు. జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాల విద్యార్థి, విద్యార్థినీల చేత మాదక ద్రవ్యాల (డ్రగ్స్)వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వాటి నిర్వహణ మీద అవగాహన కల్పించి వాటికి దూరంగా ఉంటామని వారి చేత ఎమ్మెల్యే నాగరాజు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించి సర్వనాశనం చేసిందని కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. పాఠశాల తరగతి గదులు తెరుచుకోకముందే పాఠశాలకు విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు విద్యార్థినీ విద్యార్థులకు దుస్తులను పాఠశాలకు చేర్చిందని , విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి పెట్టిన ప్రత్యేక దృష్టికి నిదర్శనమన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో పేద విద్యార్థులకు భవిష్యత్తు తరాలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా అందరి సహాయ సహకారాలతో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మౌలిక



వసతులు జరుగుతుందన్నారు . ఇక విద్యార్థులు తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు పోవద్దని అప్పులు చేసి ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హత కలిగిన ఉపాధ్యాయులతో విద్యను అందిస్తున్నారని , ప్రైవేటు పాఠశాలలో పది అక్షరాలు నేర్చుకున్న అంతే ప్రభుత్వ పాఠశాలలో రెండు అక్షరాలు నేర్చుకున్న దానితో సమానమని ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనం విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందని , విద్యార్థులు తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు పోవద్దని రానున్న కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే పోటీతత్వం ఉంటుందని ప్రైవేటు బడులను ప్రైవేటు పాఠశాలల వైపు కన్నెత్తి చూడకుండా ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు రావాలని సూచించారు. మన వర్ధన్నపేట నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తల్లిదండ్రులు పిల్లలను చెడు మార్గంలో గంజాయి చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు పిల్లలపై పర్యవేక్షణ ఉండాలని అలాగే వారి విద్యా విధానాన్ని గమనిస్తూ ఉపాధ్యాయులకు వివరణ తీసుకోవాలన్నారు. ఈ పాఠశాలకు త్వరలోనే సిడిఎఫ్ నిధుల నుంచి కేటాయించి పనులు పూర్తిచేసే పాఠశాలను అన్ని వసతులు కల్పించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థి విద్యార్థినీలు పే బ్యాక్ టు ద సొసైటీఅనే నినాదంతో ముందుకు వచ్చి వాళ్ళు చదువుకున్న పాఠశాలకు ఏదైనా రూపంలో సహాయక సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు కోరారు. ఈ సైకిల్ ల పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ అని, సుధూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రతి ఒక్కరికి రోటరీ క్లబ్ వారి సహకారంతో సైకిలను అందిస్తానని సైకిల్ రానివారు ఎవరు బాధపడొద్దు అని ప్రతి ఒక్కరికి ఇచ్చేది నా బాధ్యత అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ఫలితాలు సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేసినప్పుడే మెరుగైన ఫలితాలు సాధించగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు కోరే చంద్రమౌళి, పాఠశాల ప్రిన్సిపల్ నరసింహారావు, స్థానిక కార్పొరేటర్ ఈదుర్ల అరుణ - విక్టర్, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.




# స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ ప్రారంభం

వరంగల్ జూన్ 25 ( ప్రభాత ఉదయం బ్యూరో): హనుమకొండ డిఎస్ఏ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ స్కూల్స్ కు సెలక్షన్స్ బుధవారం ప్రారంభమయ్యాయి. హకీంపేట, కరీంనగర్, అదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్ కోసం హనుమకొండ జిల్లా స్థాయి సెలక్షన్స్ ను బుధవారం హనుమకొండ జిల్లా యువజన క్రీడా అధికారి గుగులోతు అశోక్ కుమార్ జే ఎన్ ఎస్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయి స్పోర్ట్స్ స్కూల్స్ సెలక్షన్స్ రెండు రోజులపాటు జరుగుతాయని చెప్పారు. బుధవారం మొదటి రోజు సెలక్షన్లో హనుమకొండలోని వివిధ మండలం నుంచి 16 మంది క్రీడాకారులు హాజరయ్యారని తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి హకీంపేట్ లో జరిగే రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్స్ సెలక్షన్స్ కు పంపుతామని అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట శ్యాంప్రసాద్, పిడి లు ప్రేమ్ ప్రసాద్ రావు, కిషన్ నాయక్, డి ఎస్ ఏ కోచ్ లు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులుకి స్వాగతం పలికిన జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

జనగామ, జూన్ 25 (ప్రభాత ఉదయం): జిల్లాలో యువజన కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కు విచ్చేసిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జి ఖలీద్ హమీద్ విచ్చేసిన సందర్భంలో బుధవారం జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసిన జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్. అనంతరం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులతో పాటు ,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోనాసి క్రాంతి, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ కృష్ణన్ ,జనగామ, స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి నియోజకవర్గాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్క సంతోష్ రెడ్డి,విజయ్,రాజేష్ నాయక్, జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాష్ యాదవ్,వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బాస్,సుమన్,బాలరాజు,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు,13,14వ వార్డు అధ్యక్షులు స్టాలిన్, అజమ్,యూత్ కాంగ్రెస్ నాయకులు రఘు,పవన్,అరవింద్,నాని, భాస్కర్ ,మల్లికార్జున,రాజు తదితరులు పాల్గొన్నారు.



# మత్స్య సంపదతో ఆర్థికంగా బలపడుతున్నాం

### కేంద్ర బృంద సభ్యులకు తెలియజేసిన స్టేషన్ఘన్పూర్ మత్స్యకారులు

జనగామ, జూన్ 25 (ప్రభాత ఉదయం): కేంద్ర జలశక్తి అభయాన్ బృంద సభ్యులు కేంద్ర భూగర్భ జల శాఖ సైంటిస్ట్ డాక్టర్ సుధీర్ భూగర్భజాల శాఖ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ చరణ్ లతో కలిసి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ స్టేషన్ఘన్పూర్ స్థానిక మత్స్యకారులతో రిజర్వాయర్ ను సందర్శించారు.ఈ సందర్భంగా మత్స్యకారులు పర్యటన బృందానికి స్వాగతం పలికారు. సంబంధిత మత్స్య శాఖ అధికారి రానా ప్రతాప్ మత్స్య సంపదతో వారు పొందుతున్న ఆర్థిక అభివృద్ధిని వివరించారు.దేవాదుల ప్రాజెక్ట్ నీటితో ఈ ప్రాంతం సస్యశ్యామలం అయిందన్నారు.ఈ ప్రాంతంలో మత్స్యకారుల సంఘం ఒకటి ఉండగా 700 మంది మత్స్యకారులు ఉపాధి పొందుతున్నట్లు వివరించారు.మత్స్యశాఖలో 192 సంఘాలు ఉన్నాయని వాటిల్లో 19 వేల మంది సభ్యులు ఉన్నట్లు చెప్పారు ఒక్కొక్క కుటుంబంలో నలుగురు చొప్పున సుమారు 80000 మంది మత్స్య సంపదపై ఆధారపడి దీవిస్తున్నట్లు బృందం దృష్టికి తీసుకువచ్చారు. జిల్లాలో 9 రిజర్వాయర్లు ఉండగా 723 చెరువులో చేపల పెంపకం చేపట్టినట్లు తెలిపారు అంతకుముందు కేంద్ర బృందం నిడిగొండలో నిర్మించిన అమృత్ సరోవర్ ట్యాంకును సందర్శించి నీటి వినియోగాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి విక్రమ్ కుమార్ డి ఆర్ డి ఏ అదనపు పీడి చంద్రశేఖర్ మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా పాగుంట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామీ వారి కళ్యాణోత్సవం

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 25 (ప్రభాత ఉదయం) కేటిదొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో వెలసిన పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా కొనసాగింది. బుధవారం తెల్లవారుజామున నుంచే ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉదయం ప్రాతఃకాల పూజలు, అభి షేకం, దీక్షా హెూమం, శాంతిహెూమం, పూర్ణాహుతి, చక్ర స్నానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంత రం అలివేల మంగ సమేత లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం మహామంగళ హారతి, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతోపాటు అన్నదానం నిర్వహించారు.








## స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామిణ్ 2025లో జిల్లా ముందంజలో ఉండాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ, జూన్ 25 (ప్రభాత ఉదయం): స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2025 లో జిల్లా ను దేశంలో అగ్రగామిగా నిలపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో అన్ని మండలాల ఎంపీడీఓ, ఎంపీఓ, ఏపీఎంస్, ఏపీఓ అన్ని పంచాయితీ కార్యదర్శులకి ఎస్.ఎస్.జి-2025 పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ... ప్రతీ గ్రామంలో చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్య కార్మికుల పనితీరు బాగుండాలన్నారు.ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా..సరైన పారిశుధ్య నిర్వహణకు ప్రతీ గ్రామానికి 20 చొప్పున ఇంకుడు గుంతలను నిర్మించాలన్నారు.ఎస్.ఎస్.జి(జి) పారామీటర్స్ అన్నీ సరిగా ఉండేలని... ప్రతి పౌరుని ద్వారా ఎస్బిఎం(జి) ఎస్ఎస్జి -2025 మొబైల్ అప్ ద్వారా సిటిజన్ ఫీడబాక్ ఇచ్చేలా కృషి చేసి జిల్లా ప్రతిష్టని నిలపాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ కి సంబందించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయితీ అధికారిణి స్వరూప, డి.ఎల్.పి.ఓ వెంకట్ రెడ్డి, ఎస్బిఎం - డిసి కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.




మారకద్రవ్యాల పై రూపొందించిన పోస్టర్ ను విడుదల చేస్తున్న పోలీసులు

## డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రజలతో కలిసి యుద్ధం

**వారం రోజుల పాటు నిర్వహించనున్న యాంటీ డ్రగ్ వీక్ కార్యక్రమాలు.**

**అన్ని పోలీస్ స్టేషన్ ల వద్ద వద్ద యాంటీ డ్రగ్ సోల్జర్ ఫోటో పాయింట్స్.**

**ప్రజలు, విద్యార్థులు పోలీసులతో భాగస్వాములై మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా యుద్ధం చేయాలని పిలుపు.**

**క్యూఆర్ కోడ్ స్కాన్ తో యాంటీ డ్రగ్ సోల్జర్ సర్టిఫికెట్ అందజేత**

**జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 25(ప్రభాత ఉదయం) మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ విద్యార్థులు జిల్లా పోలీసు యంత్రాంగం తో కలిసి యుద్ధం చేయాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు పిలుపునిచ్చారు. జిల్లాలో వారం రోజుల పాటు యాంటీ డ్రగ్ వీక్ నిర్వహించడం జరుగుతుందని, ఈ యాంటీ డ్రగ్ వీక్ లో భాగంగా పోలీస్ అధికారులు పోలీస్ స్టేషన్ ల పరిదిలో పాఠశాలలు, కళాశాలలో యువతకు, ప్రజలకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ , మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ప్రస్తుత సమాజం మాదకద్రవ్యాల బారినపడి ముఖ్యంగా యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని డ్రగ్స్ వల్ల కుటుంబాలు రోడ్డున పడిన సందర్భాలు ఎన్నో ఉ న్నాయని గుర్తు చేశారు. డ్రగ్స్ , గంజాయి కి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్న జిల్లా ప్రజలు డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారాన్ని అందించాలని తెలిపారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడే ఐ యామ్ యాంటీ డ్రగ్ సోల్జర్ అంటూ జిల్లా ఎస్పీ పోటో పాయింట్ లో పోటో దిగి జిల్లా లోని విద్యార్థులు, యువత, పోలీస్ అధికారులు సిబ్బంది కూడా డ్రగ్స్ కు వ్యతిరేకంగా ఫోటో పాయింట్ వద్ద ఫోటోలు దిగి క్యూఆర్ కోడ్ తో యాంటీ డ్రగ్ సోల్జర్ సర్టిఫికెట్ను పొంది దానికి అనుగుణంగా ప్రవర్తించాలని సూచించారు.

## 9 ఏండ్ల బాలికపై లైంగికదాడికి యత్నం

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 25(ప్రభాత ఉదయం) కేటిదొడ్డి మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తొమ్మిదేండ్ల బాలికపై లైంగిక దాడికి యత్నించాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కేటిదొడ్డి మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఈనెల 22న గ్రామంలో ఎవరు లేని సమయంలో ఇంటి బయట ఆడుకుంటున్న 9 సంవత్సరాల బాలికను వ్యవసాయ పొలంలోకి తీసుకెళ్లాడు. అనంతరం లైంగిక దాడికి యత్నించగా గమనించిన స్థానికులు కేకలు వేయడంతో ఆ వ్యక్తి అక్కడి నుంచి పరారయ్యాడు. గురువారం బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

## జాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం వేడుకలు



గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 25 (ప్రభాత ఉదయం)అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ధరూర్ మండలం జాంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.రేవతి యోగాను ఉద్దేశించి పలు విషయాలను వివరించారు. పలు ఆసనాలు వేసి వేదిక పై ఉన్న విద్యార్థులకు నేర్పించారు వారు వారి నిజజీవితం లో యోగ వలన కలిగిన లాభాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్,,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో చిక్కిన ఎస్సై రాంచందర్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, జూన్ 25(ప్రభాత ఉదయం)జిల్లా లోని కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లో ఎస్సై 2 గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రాంచందర్ జీ బుధవారం రాత్రి ఏ సి బి వలలో చిక్కారు. ఎసిబి అధికారులు తెలిపిన వివరాలు మేరకు భూ వివాదం లో మండలంలోని గూండరు గ్రామానికి చెందిన నంబి వెంకటయ్య కు స్టేషన్ బెయిల్ ఇవ్వడానికి కేసు నెంబర్ 220/2025 కి సంబంధించిన కేసులో 10 వేలు లంచం డిమాండ్ చేసారని అందులో 10 వేలు బుధవారం రాత్రి 9 గంటలకు నంబి వెంకటయ్య వద్ద రెండవ ఎస్సై రాంచందర్ జీ డబ్బులు తీసుకొని ఫ్యాంటు చేబులో పెట్టుకున్న సందర్భంగా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందని తెలిపారు. గురువారం ఉదయం నాంపల్లి ఎసిబి కోర్టులో హాజరు పరచడం జరుగుతుంది అని తెలిపారు.



నగదుతో ఎసిబి అధికారులకు చిక్కిన ఎస్సై రామచందర్ జి




## ఘన జీవామృతం తయారీపై అవగాహన

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 25 (ప్రభాత ఉదయం)పంటల దిగుబడి పెరగడంలో, నేల ఆరోగ్య పరిరక్షణలో ఘన జీవామృతం ప్రధాన పాత్ర పోషించగలదని చింతలకుంట ఏఈఓ భరతసింహ్మా అన్నారు. బుధవారం కేటిదొడ్డి మండలం చింతలకుంట రైతు వేధికలో ఏఈఓ భరత సింహా ఆధ్వర్యంలో ఘన జీవామృతం తయారీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా, రైతులు స్వయంగా తయారు చేసుకునే శక్తివంతమైన సేంద్రియ ఎరువుల గురించి ఈ కార్యక్రమంలో ప్రాథమికంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:.. ఘన జీవామృతం అనేది రైతులు తక్కువ ఖర్చుతోనే తయారు చేసుకొని తమ పొలాల్లో వాడగలిగే సహజపద్ధతిలో తయారయ్యే సేంద్రియ శక్తివంతమైన ఎరువుగా నిలుస్తోందన్నారు. ఆవు మూత్రం, పేడతో మంచి ఎరువులు తయారు చేసుకోవచ్చన్నారు. ఎకరాకు సరిపడా ఘన జీవామృతం తయారు చేసుకోవాలంటే 100 కిలోల ఆవు పేడ, 400 కిలోల శెనగపిండి, 100 కిలోల పుట్టమట్టి, బెల్లం వేసి కలియబెట్టి పిడకలుగా చేసుకోవాలన్నారు. అనంతరం ఘన జీవామృతం తయారీకి అవసరమైన పదార్థాలు, తయారీ పద్ధతి, వేసే పద్ధతులు , దాని ప్రయోజనాలపై రైతులకు ప్రాక్టికల్ గా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టెద్దుల అమావాస్య

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 25 (ప్రభాత ఉదయం)జోగుళాంబ గద్వాల జిల్లాలో రైతులు మట్టెద్దుల అమావాస్యను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. వర్షాలు బాగా కురిసి, పంటలు పండాలని వివిధ వర్గాలవారు పూజలు చేశారు. ఏరువాక పౌర్ణమి అనంతరం వచ్చే ఈ అమావాస్య రోజు కుమ్మరులు ఒండ్రు మట్టితో తయారు చేసిన మట్టెద్దులను విక్రయిస్తారు. రైతులు, పొలాలు ఉన్నవారు కొనుగోలు చేసి, వాటిని గరక, పూలు, పసుపు, కుంకుమతో అలంకరించారు. అనంతరం పూజలు చేశారు.



భక్షాలు, ఇతర తీపి వంటకాలను చేసుకొని ఆరగించారు. కర్నాటక సరిహద్దులో ఉ న్న తెలంగాణ ప్రాంతాల్లో ఈ పండుగను ఘనంగా జరుపుకున్నారు.



అమ్మపురం సంస్థానాధీశులు రాంభూపాల్‌ను కలిసిన నాయకులు

## శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న కొత్తకోట మండల సీనియర్ నాయకులు ఎం బీమ్ రెడ్డి

కొత్తకోట, జూన్ 25(ప్రభాత ఉదయం) పేదల దేవుడు శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి వారిని అమావాస్య సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ రాజేశ్వరమ్మ భీమ్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అమ్మపురం మాజీ సంస్థ నాధీషులు, మాజీ ఎమ్మెల్యే రాజా సోమా భూపాల్ కుమారుడు కురుమూర్తి ఆలయ శాశ్వత ధర్మకర్త రామ్ భూపాల్ ని మర్యాదపూర్వకంగా వనపర్తి రోడ్డు మాజీ మార్కెట్ చైర్మన్ భీమ్ రెడ్డి , ఆలయ పాలకమండలి అధ్యక్షులు జి గోవర్ధన్ రెడ్డి,ఈఓ మాధవేశ్వర రెడ్డి, డైరెక్టర్ బాదం వెంకటేష్ ,ఆలయ ఉద్యోగి చారి కలిశారు.

# భూగర్భ జలాలపై తీసుకున్న చర్యలు ప్రశంసనీయం

### కేంద్ర జల శక్తి బృంద సభ్యులు

### సైంటిస్ట్ సుధీర్, డిప్యూటీ డైరెక్టర్ చరణ్

జనగామ, జూన్ 25(ప్రభాత ఉదయం): భూగర్భ జలాలపై తీసుకున్న చర్యలు ప్రశంస నీయం..అని కేంద్ర జల శక్తి బృంద సభ్యులు సైంటిస్ట్ సుధీర్, డిప్యూటీ డైరెక్టర్ చరణ్ లు అన్నారు బుధవారం ఆదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తో కలిసి స్టేషన్ ఘనపూర్ డివిజన్ లోని తాటికొండ గ్రామంలో పర్యటించారు. తొలుత తాటికొండ రైతువేదికలో మహిళా సంఘ సభ్యులతో సమావేశమై త్రాగునీటి సరఫరా పై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో త్రాగునీటికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని బావులు బోర్ల ద్వారా త్రాగునీటిని తెచ్చుకునే వారమని కాలక్రమేన ప్రభుత్వం గ్రామపంచాయతీ లలో ట్యాంకులను నిర్మాణం చేసి ఇంటింటికి త్రాగునీరు అందించినట్లు తెలిపారు.ప్రస్తుతం మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా జరుగుతున్నదని త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేవని మహిళలు తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ వ్యవసాయ సేద్యం ఏ విధంగా చేస్తున్నారు పంట దిగుబడి ఎంత వస్తుంది అని ప్రశ్నించగా గతంలో దిగుబడి అంతంత మాత్రమే ఉండేదని ప్రస్తుతం గతం కంటే దిగుబడి రెండింతలు పెరిగిందని



వ్యవసాయమే జీవనోపాధిగా మారిందని మహిళలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్టేషన్ ఘన్పూర్ లో రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడం ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగాయని వ్యవసాయంపై ఆధారపడి ప్రజలు జీవిస్తున్నట్లు కేంద్ర బృందం కు వివరించారు.అనంతరం తాటికొండ అటవీ ప్రాంతంలో గుట్టలపై నుండి క్రిందకు పడుతున్న వర్షపు నీటిని కాంటూరు కంటకాల ద్వారా అంచలంచలుగా నిర్మాణాలు చేపట్టడంతో వర్షపు నీరు వేగవంతంగా కిందకు వెళ్లకుండా అడ్డుకోవడం భూగర్భ జలాలు ఇంకింప చేసేందుకు కారణంగా పేర్కొన్నారు.ఆయా ప్రాంతాలలో మత్స్యశాఖ ద్వారా ఫిష్ పాండ్ జీవనోపాధి సాధిస్తున్న మారపాక రాములు నిర్వహణ తీరును కేంద్ర బృందంకి వివరించారు అలాగే గ్రామంలో నాలుగు ఎకరాల లో మామిడి చెట్లు సాగు చేపట్టిన గుగులోతు రమేష్ రైతుతో



మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర బృందం సంతృప్తి వ్యక్తం చేస్తూ సాంకేతిక విజ్ఞానం తో ఉన్నత విద్య అభ్యసించిన యువత వ్యవసాయ సేద్యంపై దృష్టి పెడుతూ తక్కువ నీటితో జీవనోపాధి పొందటం తోటి వారికి ఆదర్శంగా ఉన్నారన్నారు. పలువురు రైతులు ముందుకు వస్తే బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తాయని అధికారులు ఆయా రంగాలలో శిక్షణ ఇప్పిస్తూ తోడ్పాటు అందించాలని తెలిపారు. రైతులు కూడా సరికొత్త విధానాలు తో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని తమ ఆర్థిక పరిస్థితులు మెరుగుపరుచుకోవచ్చని ఉన్నతంగా రాణించవచ్చునని తెలియచెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వసంత, వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, మత్స్యశాఖ అధికారి రాణా ప్రతాప్ అదనపు డిఆర్డిఏ పిడి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.